క్లుప్తంగా

చారాలలో నేడు కేంద్ర బృందం పర్యటన

చౌడేపల్లి: మండలంలోని చారాలలో కేంద్ర బృందం గురువారం పర్యటించనున్నట్లు ఎంపీడీఓ సుధాకర్ తెలిపారు. సచివాలయంలో సేవలతో పాటు రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నిర్వహణపై ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకోనున్నారు.

చేతుల శుభ్రతపై అవగాహన

బైరెడ్డిపల్లె: వెంగంవారిపల్లె ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. బైరెడ్డిపల్లె పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ మాట్లాడుతూ.. ఆహారం తినే ముందు తప్పనిసరిగా చేతులను శుభ్రం చేసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటారన్నారు.

క్రీడా సామగ్రి వితరణ

శాంతిపురం: గ్రేస్ మేరీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాళ్లబూదుగూరు, తుమ్మిశి జెడ్పీ ఉన్నత పాఠశాలలకు సుమారు రూ.40 వేల విలువైన క్రీడా సామగ్రిని అందజేశారు. ట్రస్టు ప్రతినిధులు ఆరోగ్యరాజ్, జేసుమేరీ, హెచ్‌ఎంలు రామచంద్రయ్య, ధనలక్ష్మి విద్యార్థులకు అందజేశారు.

విత్తన శుద్ధితో అధిక దిగుబడి

రొంపిచెర్ల: విత్తన శుద్ధితో పంట సాగు చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చని చిత్తూరు రైతు శిక్షణ కేంద్రం శాస్త్రవేత్త నాగ పద్మని అన్నారు. బుధవారం రొంపిచెర్ల ఆర్బీకేలో రైతులకు అవగాహన కల్పించారు. వేరుశనగ, వరి, కంది తదితర ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు.

నిర్మాణ పనులను వేగవంతం చేయండి

సోమల: షాదీమహల్, జగనన్న కాలనీ లేవుట్-2 పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ ఈశ్వరయ్య, పార్టీ నేత నాగరాజారెడ్డి అన్నారు. బుధవారం కందూరులో తహసీల్దార్ శ్యాంప్రసాద్‌రెడ్డితో కలిసి ఆయా పనులను పరిశీలించారు.

క్రీడా విజేతలకు బహుమతులు

గంగవరం: పలమనేరు ఎస్వీసీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవరం వాలీబాల్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ వెంకటేశులు, కళాశాల స్థల దాతలు గంగిరెడ్డి, రత్నారెడ్డి, ఎస్వీయూ వ్యాయామ విభాగాధిపతి శివశంకర్‌రెడ్డి, కళాశాల డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడు శ్రీపురం సీతారామయ్య, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ సిరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

- ఏపీకి జగనే ఎందుకు కావాలిలో ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో రాష్ట్రంలో సువర్ణపాలన సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమంలో భాగంగా బుధవారం అబకలదొడ్డిలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం స్థానికులతో సమావేశమయ్యారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించేందుకు జనం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలని, ఆనందంగా ఉండాలని సీఎం ప్రతి క్షణం శ్రమిస్తున్నారని తెలిపారు. సభ అనంతరం స్థానికులతో ముఖాముఖీ నిర్వహించి, పల్లె నిద్రలో భాగంగా అక్కడే రాత్రి బస చేశారు. రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, వైస్ ఎంపీపీ పట్టాభి, పార్టీ నాయకులు బుల్లెట్ దండపాణి, చిన్నప్ప, సోమారెడ్డి, మురుగేష్, చలపతి పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండలంలోని ముత్తుకూరు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సుష్మకీర్తి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్ వెంకట్ భార్గవ్, మాజీ సర్పంచ్ వెంకటరత్నం, తమ్మిరెడ్డి, రాజా రెడ్డి పాల్గొన్నారు.

రొంపిచెర్ల: బొమ్మయ్యగారిపల్లె గ్రామ సచివాలయ పరిధిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు రెడ్డీశ్వర్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు దేవులపల్లె హరినాథ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీంఖాన్, వైస్ ఎంపీపీ విజయశేఖర్ పాల్గొన్నారు.

సదుం: అర్హులందరికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు ఎంపీపీ ఎల్లప్ప తెలిపారు. ఎర్రాతివారిపల్లెలో సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండా ఆవిష్కరించారు. సర్పంచ్‌లు కళావతమ్మ, ఎల్లప్ప, నాయకులు రెడ్డెప్పరెడ్డి, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

పుంగనూరు: మండలంలోని కుమ్మరనత్తం, పిచ్చిగుండ్లపల్లెలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, కొత్తపల్లె చెంగారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి పాల్గొన్నారు.

వి.కోట: ముదరందొడ్డి పంచాయతీ సుద్దులకుప్పంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఎంపీపీ యువరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌ఏగాస్, మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ శ్రీరాములరెడ్డి పాల్గొన్నారు.

చౌడేపల్లె: జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి, జేసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీలు నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, పాల ఏకరి కార్పొరేషన్ డైరక్టర్ లడ్డురమణ పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని కల్లూరు-2 సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మండల కన్వీనర్ నాథమునిరెడ్డి పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని కొత్తపల్లి సచివాలయంలో సర్పంచ్ గిరిరాజారెడ్డి పార్టీ జెండా ఎగురవేసి అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి బోర్డును ప్రదర్శించారు.

సోమల: మండలంలోని నంజంపేట సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్, గంగాధరం, రాశెట్టి మధు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె: రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి జగనన్నతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప అన్నారు. వెంగంవారిపల్లెలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఎగురవేశారు. జెడ్పీటీసీ ఆర్.కేశవులు, కార్తీక్ పాల్గొన్నారు.




శాంతిపురం: సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ భరత్, బైరెడ్డిపల్లె: వెంగంవారిపల్లెలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప

డిసెంబర్ 9న జాతీయ లోక్‌అదాలత్



మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాసరావు

గంగవరం: డిసెంబర్ 9వ తేదీ జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి పగడాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పలమనేరు బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. క్రిమినల్, సివిల్, బ్యాంకు, పెండింగ్, ప్రీ లిటిగేషన్ కేసులను రాజీ మార్గంలో పరిష్కారానికి సహకరించాలని కోరారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, ఏజీపీ మోహన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు పరమశివప్ప పాల్గొన్నారు.

కందిపంటలో సస్యరక్షణపై అవగాహన

పులిచెర్ల(కల్లూరు): వర్షాధార పంటగా రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన కందిపంటకు సస్యరక్షణ చేపట్టాలని వ్యవసాయశాఖ ఏడీఏ శివకుమార్, ఏఓ లక్ష్మీప్రసన్న అన్నారు. బుధవారం మండలంలోని వెంకటదాసరపల్లె పంచాయతీలో రైతులు సాగుచేసిన కంది పంటను పరిశీలించారు. కంది పూత దశలో ఉందని, పంట అధిక దిగుబడికి, చీడపీడల నివారణకు ఒక లీటరు నీటిలో 5ఎంఎల్ వేపనూనె కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.

భరత్‌ను ఆశీర్వదించండి



చీరలు పంచుతున్న ఎమ్మెల్సీ భరత్ భార్య దుర్గ

శాంతిపురం: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న ఎమ్మెల్సీ భరత్‌ను ఆశీర్వదించాలని ఆయన భార్య దుర్గ ప్రజలను కోరారు. బుధవారం శివరామపురం పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి మహిళలకు చీరలను అందజేశారు. భరత్‌కు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ప్రజల కోసం మరింత పనిచేస్తారని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వనిత, కార్పొరేషన్ల డైరెక్టర్లు నాగమ్మ, నాగభూషణమ్మ, వైస్ ఎంపీపీ సరస్వతి, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి

గంగవరం: అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీపీ రోజా అన్నారు. బుధవారం పలమనేరు ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాల అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా సభ్యుల సలహాలు తీసుకున్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. జెడ్పీటీసీ మల్లిక రంగనాథం, వైస్ ఎంపీపీలు జయశ్రీబాలాజీనాయుడు, గజేంద్ర పాల్గొన్నారు.

క్రీడా పోటీలను విజయవంతం చేద్దాం

పులిచెర్ల(కల్లూరు): ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను సమన్వయంతో విజయవంతం చేద్దామని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంఈఓలు, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 17వ తేదీ నుంచి కోకో, వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలు ఉంటాయని.. 15 ఏళ్ల పైబడిన వారు ఆయా సచివాలయాల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ఆర్థిక సాయం

రామకుప్పం: బందార్లపల్లి పంచాయతీ పాముబోయినపల్లికి చెందిన చెంగల్రాయరెడ్డి (80) బుధవారం మృతి చెందారు. ఎమ్మెల్సీ భరత్, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, రెస్కో చైర్మన్ సెంథిల్ మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు.

స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ

సదుం/ సోమల: సదుం, సోమల పోలీస్‌స్టేషన్లను డీఎస్పీ సుధాకర్‌రెడ్డి బుధావరం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పలు రికార్డులను పరిశీలించారు. దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.

చెడ్డీ గ్యాంగ్‌పై అప్రమత్తంగా ఉండండి

సోమల: జిల్లాలో చెడ్డీ గ్యాంగ్ తిరుగుతున్నట్లు సమాచారం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ వెంకట నరసింహులు అన్నారు. ఈ గ్యాంగ్ రాత్రి సమయాల్లో చోరీలకు పాల్పడుతుందని తెలిపారు. రాత్రి సమయాల్లో ఎవరైనా పిలిచినా, తలుపు తట్టినా, సహాయం చేయాలని కేకలు వేసినా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తొందరపడి తలుపులు తీయొద్దని కోరారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంటికి తాళాలు వేసి ఊర్లకు వెళ్లే వారు ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

పుస్తక ప్రదర్శన



పుస్తక ప్రదర్శనలో పాఠకులు

శాంతిపురం: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. శాంతిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సోగడబల్ల జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్స్ పోటీలను నిర్వహిస్తామని లైబ్రేరియన్ సుభాషిణి తెలిపారు. 6,7 తరగతుల వారు జూనియర్స్, 8,9,10 తరగతుల వారు సీనియర్స్ విభాగంలో పోటీలో పాల్గొంటారని చెప్పారు. వ్యాస రచనలో గ్రంథాలయాల అవశ్యకత, జగనన్న విద్యా దీవెన-సంక్షేమ పథకాలు, వక్తృత్వ పోటీల్లో గ్రంథాలయాల ఉపయోగాలు, డిజిటల్ లైబ్రెరీల ప్రాముఖ్యత, చిత్రలేఖనంలో జాతిపిత గాంధీజీ చిత్రం, రాష్ట్ర చిహ్నం అంశాల్లో పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు ఈ నెల 20న బహుమతులను అందిస్తామని చెప్పారు.

సద్వినియోగం చేసుకోండి

గంగవరం: పలమనేరుశాఖ గ్రంథాలయంలో 22 వేలకుపైగా పుస్తకాలు ఉన్నాయని.. పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి హేమంత్‌కుమార్ తెలిపారు. పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, రామాయణం, మహాభారతం, భాగవత పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

గంగవరం: పలమనేరు నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుని సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న 9మంది అర్హులకు ఎమ్మెల్యే వెంకటేగౌడ బుధవారం చెక్కులు అందజేశారు. మొత్తం రూ.3.88 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.